## క్లుప్తంగా

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

కడ్తాల్: మండల కేంద్రంలో మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. యాదవ కులసంఘం నాయకులు రాములుయాదవ్, యాదయ్యయాదవ్, యాదయ్య, సత్యంయాదవ్, అంజయ్యయాదవ్, పాండుయాదవ్, మల్లయ్య, చెన్నయ్య, స్వామియాదవ్, చిన్న, గణేశ్, వెంకటేశ్, మల్లయ్య, యాదయ్య, కృష్ణయాదవ్, జంగయ్యయాదవ్, రాజు, చిన్నరాములు యాదవ్, పెద్ద రాములు యాదవ్, మల్లేశ్ ఉన్నారు.

### యాచారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సందీప్‌కుమార్

యాచారం: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని మండల వ్యవసాయాధికారి సందీప్‌కుమార్ రైతులకు సూచించారు. యాచారం మండల కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని తెలిపారు. ఏ–గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2,203, సాధారణ గ్రేడ్ క్వింటాల్‌కు రూ.2,183 అని తెలిపారు. ధాన్యం విక్రయించిన వారం, పక్షం రోజుల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. వారం రోజుల్లో చింతపట్ల, నందివనపర్తిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని అన్నారు.

### మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

హయత్‌నగర్: హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు హయత్‌నగర్‌లోని పలు రహదారులపై బుధవారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.78వేల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఔటర్ రింగురోడ్డు పరిధిలోని కొహెడ, తుర్కయంజాల్, బ్రాహ్మణపల్లి రహదారుల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాల్లో తరలిస్తున్న రూ.77,900 విలువైన 68 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### కొనసాగుతున్న నామినేషన్లు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి బుధవారం నలుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్‌ఓ అనంతరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి తరఫున మరో నామినేషన్ వేణుగోపాల్‌రెడ్డి వేశారు. బీజేపీ తరఫున నోముల దయానంద్‌గౌడ్, బీఎస్పీ తరఫున మల్లేష్ రెండుసెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా శంకర్‌రెడ్డి నామినేషన్ వేశారు.

**కల్వకుర్తి నుంచి..**

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఇండియా ప్రజాబంధు పార్టీ నుంచి ఆమనగల్లుకు చెందిన అమర్‌నాథ్, స్వతంత్ర అభ్యర్థిగా రేఖ్యానాయక్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా హన్మదాస్, రాజుగౌడ్ నామినేషన్లు దాఖలు చేశారు.

### కళాకారులకు సన్మానం



వనస్థలిపురం: కళల కాణాచి, తెనాలి, వేద గాయత్రి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వీణా అవార్డ్స్ పద్య పౌరాణిక నాటక పోటీలలో శ్రీకళానికేతన్ హైదరాబాద్ వారు ప్రదర్శించిన వసంత రాజీయం ఉత్తమ ప్రదర్శన ప్రథమ స్థానంలో నిలిచి బంగారు వీణతో పాటు రూ. లక్ష నగదు బహుమతి పొందింది. ఈ సందర్భంగా శ్రీకళానికేతన్ ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురంలో నిర్వహించిన కార్యక్రమంలో నాటకంలో పాల్గొన్న కళాకారులను ఘనంగా సన్మానించారు. శ్రీకళానికేతన్ అధ్యక్షుడు లయన్ సాధు శ్యాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తడకమళ్ల రామచంద్రరావు, మారంరాజు రామచంద్రరావు, బాపనపల్లి పరమేష్, సురభి వెంగమాంబ, డాక్టర్ శ్రీజ సాదినేని, దారు వీణ, సోమా అంజిరెడ్డి, హరినాథ్, నాగేశ్వర్‌రావు, లక్ష్మణరాజు పాల్గొన్నారు.

# రసకందాయంలో 'రాజకీయం'

- నియోజవకర్గంలో జోరందుకున్న చేరికలు
- ఎప్పుడు, ఎవరు, ఏపార్టీలో చేరుతారో తెలియని పరిస్థితి
- క్యాడర్‌ను కాపాడుకోలేక తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు
- కమ్యూనిస్టుల ప్రభావం తగ్గినట్టేనా!

మంచాల: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎప్పుడు.. ఎవరు.. ఏ పార్టీ మారుతున్నారో తెలియని పరిస్థితి. దీంతో నియోజకవర్గంలో రాజకీయ రసవత్తరంగా మారింది. పార్టీ ఫిరాయింపులు అభ్యర్థులకు తలనొప్పిగా మారాయి. ఉదయం వరకు ఒక పార్టీ.. సాయంత్రానికి మరోపార్టీ అన్న చందంగా మారింది నాయకుల పరిస్థితి. ప్రతిపక్ష పార్టీల నాయకులే కాదు, అధికార పార్టీకి చెందిన నాయకులు కూడా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. పోలింగ్ తేదీ వరకు ఎవరు..ఏ పార్టీలో ఉంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

**తగ్గిన కమ్యూనిస్టుల ప్రభావం!**

నియోజకవర్గంలో ఒకప్పుడు కమ్యూనిస్టుల ప్రభావం అధికంగా ఉండేది. ఇక్కడ మూడు పర్యాయాలు సీపీఎం పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన చీలికలు ఆ పార్టీ బలహీనపడడానికి ప్రధాన కారణంగా మారింది. అయినప్పటికీ ఇక్కడ కమ్యూనిస్టు పార్టీలు ఎవరికి మద్దతు ఇస్తే వారిదే గెలుపుగా ఉండేది. చీలిక అనంతరం ఒకసారి టీడీపీ–సీపీఎం కూటమి గెలుపొందగా.. మరోసారి కాంగ్రెస్–సీపీఎం కూటమి గెలుపొందింది. అయితే ఉమ్మడి ఏపీలో టీడీపీ అధికారంలోకి రాగానే కమ్యూనిస్టు పార్టీలు గ్రామాల్లో బలహీనపడడమే కాకుండా టీడీపీ పుంజుకుంది. అనంతరం ఇక్కడ టీడీపీ బలమైన పార్టీగా తయారైంది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఇక్కడ టీడీపీ ప్రభావం తగ్గడం స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం ఇక్కడ టీడీపీ పార్టీ ఉందా లేదా అనే సందేహం కూడా కలగకమానదు. ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తెలంగాణలో పార్టీ పోటీచేయడం లేదని ప్రకటించడంతో ఉన్న కాస్త కేడర్ కూడా పక్క పార్టీల వైపు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

**చేరికలు ఎవరికి కలిసొచ్చేనో..?**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన పట్టు ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ధీటుగా ఆ పార్టీ అధిక స్థానాలను గెలుచుకుంది. అయితే అధికార పార్టీ ప్రలోభాలతో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన మెజార్టీ ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌లో చేరారంటూ విమర్శలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మల్‌రెడ్డి రంగారెడ్డి(బీఎస్పీ).. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి(బీఆర్‌ఎస్)పై పోటీచేసి అతి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. రెండు పర్యాయాలు ఓడిపోయిన మల్‌రెడ్డి రంగారెడ్డి ఈసారి కచ్చితంగా గెలిచి చూపిస్తానని ధీమాతో ఉన్నారు. ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీని వీడిన వారిని, ఇతర పార్టీల వారిని కూడా కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. అదేస్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీలో కూడా చేరికలు జరుగుతున్నాయి. పోటీపడి మరి గ్రామాల్లో వరుసగా చేరికలు చేసుకోవడం జరుగుతుంది. ఈ వరుస చేరికలు ఏ పార్టీకి కలిసి వస్తుందో వేచి చూడాలి.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



అబ్దుల్లాపూర్‌మెట్: కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు



మంచాల: ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: మంచాల మండల సీపీఎం నాయకుడు, రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు రావుల జంగయ్య బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెప్పడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని జంగయ్య తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్నారు. కష్టపడి పనిచేసేవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అదే విధంగా అంబోత్ తండా నుంచి పలు పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

**ఇంటింటి ప్రచారం..**

యాచారం: మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో బుధవారం బీఆర్‌ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్ ఆధ్వర్యంలో నాయకులు కారుగుర్తుపై ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ సంతోష, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక..**

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని జెన్‌ఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీకి చెందిన పలువురు నాయకులు బుధవారం మండల బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు ధనుంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరినవారిలో నాగు, నెహ్రూనాయక్, హబీబ్, దస్రు, సీతారాం, అఖిల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజేష్, కేతావత్ నరేష్, వార్డు సభ్యుడు నాగు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీని రద్దు చేయిస్తా

- సేకరించిన భూములను రైతులకే ఇచ్చేస్తాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



యాచారం: సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఫార్మాసిటీని రద్దుచేయిస్తానని, సేకరించిన భూములు తిరిగి రైతులకే ఇచ్చేలా కృషి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో బుధవారం ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి అధ్యక్షతన, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఫార్మాసిటీ భూబాధితులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మల్‌రెడ్డి మాట్లాడారు. ఈ ప్రాంత రైతులు వద్దని వారిస్తున్నా.. బలవంత భూసేకరణ చేసి ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్ పార్టీని ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలన్నారు. అదే విధంగా నందివనపర్తి ఓంకారేశ్వరాలయ భూములను నాలుగు తరాలుగా సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న కౌలు రైతులకు హక్కులు కల్పించకుండా ఆ భూములను ఫార్మాసిటీకి తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు.

**బీజేపీ మోసం చేసింది..**

జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలోని 19,333 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీకి కేసీఆర్ సర్కార్‌కు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటూ ప్రజలను మోసం చేసిందని ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని స్వయంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదని అన్నారు. ఫార్మాసిటీకి అన్ని రకాల అనుమతులు కేంద్రమే ఇస్తూ గ్రామాల్లో మాత్రం రైతులను నమ్మించేలా ఆ పార్టీ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓట్లువేసి గెలిపించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. లేకపోతే బీఆర్‌ఎస్ పార్టీ ఫార్మాసిటీ పేరుతో ప్రజాధనం దోచుకుంటుందన్నారు. పర్యావరణ వేత్త నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీపతిగౌడ్, ఈసీ శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, జ్యోతినాయక్, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ శ్రీకాంత్‌నాయక్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాల సర్పంచ్‌లు రమేష్, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఫార్మాసిటీ భూబాధితులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మనయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు, నాయకులు యాదయ్య, మల్లయ్య, మైసయ్య, విజయ్‌రాథోడ్, పర్వతాలు, కిషన్, రవీందర్, పత్యా, లక్ష్మణ్, చంద్రు, రాంజ్యా, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేత నర్సింహ పాల్గొన్నారు.

**మాడ్గులలో రక్తదాన శిబిరం..**

మాడ్గుల: పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మాడ్గుల మండలంలో ఆ పార్టీ యువ నాయకుడు విజయ్ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ పద్మారెడ్డి, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ ప్రారంభించారు. యువత పెద్దఎత్తున పాల్గొని రక్తాదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, యాదయ్య, మాజీ ఎంపీపీ జంగయ్య, నాయకులు పాల్గొన్నారు

**మాడ్గులలో..**

మాడ్గులలో బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి.. సతీమణి మాధవిరెడ్డి, ఎంపీపీ పద్మారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మమ్మ,కృష్ణమ్మ, పాండు తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

కడ్తాల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు ఉన్నారు.

**రేవంత్‌ని కలిసిన నాయకులు...**

మంచాల: రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఐలయ్య, వీరేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లు: కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# బీజేపీతోనే కల్వకుర్తి అభివృద్ధి



ఆమనగల్లు: మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఆచారి

ఆమనగల్లు/మాడ్గుల: కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ కల్వకుర్తి అభ్యర్థి ఆచారి కోరారు మాడ్గుల మండలం అన్నబోయినపల్లి, సుద్దపల్లి, ఆసిరెడ్డిపల్లి తండాలో బుధవారం ఆచారి ప్రచారం నిర్వహించారు. ఆరోసారి పోటీచేస్తున్న తనను గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాసుల వేంకటేష్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కమలేష్, జిల్లా కార్యదర్శి శ్రీను, మండల అధ్యక్షుడు పెద్దయ్య, నాయకులు పాల్గొన్నారు.

**బతుకమ్మ ఆడిన ఆచారి..**

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆచారి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మాడ్గుల మండలం అన్నెబోయినపల్లిలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తనను గెలిపించాలని కోరారు.

### కాంగ్రెస్‌లో చేరిక



మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నేతలు

ఇబ్రహీంపట్నం: తెలంగాణ ఉద్యమ నాయకుడు జగదీశ్‌యాదవ్, ఆయన సతీమణి బీఆర్‌ఎస్ కౌన్సిలర్ బర్ల మంగ బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి సన్మానం

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మహారాష్ట్రలోని కేలాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సందీప్ దుర్వే, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి హాజరయ్యారు. పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లోని దయానంద్‌గౌడ్ నివాసంలో వారిని భారీ పూలమాలతో సత్కరించారు. కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని.. బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామని అన్నారు.



కేంద్రమంత్రిని సన్మానిస్తున్న నాయకులు

# ఆర్యవైశ్యులకు ప్రభుత్వం పెద్దపీట

మంత్రి సబితా రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్యవైశ్యులను ఆదరించి అక్కున చేర్చుకున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని, గతంలో ఎవరూ ఇవ్వనన్ని పదవులను ఆర్య వైశ్యులకు ఇచ్చి సముచిత స్థానం కల్పించిన బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలవాలని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి పి.సబితారెడ్డి కోరారు. ఆర్‌కేపురం డివిజన్ వాసవి కాలనీలోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించిన ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్యవైశ్యుల అభ్యున్నతి, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కేసీఆర్ ఆర్య వైశ్యులకు ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఐదుకు పైగా కార్పొరేషన్ల పదవులు ఇచ్చి, రాజకీయంగా సముచిత గౌరవం ఇచ్చారన్నారు. మీర్‌పేట్ లో వాసవి మాత ఆలయానికి స్థలం కేటాయించడంతో పాటు కమ్యూనిటీ భవనానికి 500 గజాల స్థలం ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే, రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య సంఘం సభ్యులు కోరిన విధంగా జిల్లా పరిధిలో 2 ఎకరాల స్థలం ఇస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఆర్య వైశ్యులంతా అండగా నిలవాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సబితారెడ్డి కోరారు. ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ మల్లేశం, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, చంద్రయ్య గుప్తా, చంద్రశేఖర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

# కాంగ్రెస్‌తోనే సమన్యాయం

- పార్టీ కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు: కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానించిన నాయకులు

ఆమనగల్లు: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ విఠాయిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శివలింగం, కృష్ణ, రవి, గోపి, లక్ష్మారెడ్డి, జగన్‌రెడ్డి, చెన్నయ్య, గోపినాయక్, శ్రీనునాయక్, మల్యానాయక్, నర్సిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు బుధవారం కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ విజయానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ పర్వతాలు, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పుల్యానాయక్, బాల్యానా యక్, తిరుమలేశ్, దావిద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గులలో మాధవిరెడ్డి ప్రచారం..**

మాడ్గుల: కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి మాధవి రెడ్డి కోరారు. మాడ్గులలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాడ్గుల ఎంపీపీ పద్మారెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం**

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు మానయ్య, జగన్, కృష్ణనాయక్‌త, అలీం, ఫరీద్, శ్రీకాంత్, శివలింగం తదితరులు ఉన్నారు.

**ఎన్‌ఎస్‌యూఐ ప్రచారం..**

కడ్తాల్: కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని మక్తమాదారం, నాగారెడ్డిగూడలో ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. కసిరెడ్డిని ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, జహంగీర్‌అలీ, హీరాసింగ్, బాల్‌రాజ్, చెన్నయ్య, అశోక్, ఇక్బాల్, శంకర్‌నాయక్ ఉన్నారు.

**అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు, ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను తప్పక అమలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తో పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్ వేనుగోపాల్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పట్టణ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, సేవాదళ్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు ఉన్నారు.